TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 235 | సోమవారం 17-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-



# ఇన్‌స్టాలో కొత్త పోస్టు... స్నేహితులతో ప్రధాని మోదీ

- స్నేహితులతో ప్రధాని మోదీ.. ఇన్‌స్టాలో కొత్త పోస్టు
- స్నేహితులతో గడిపిన ఆహ్లాదకర క్షణాలను గుర్తుచేసుకున్న మోదీ
- తొలిసారి స్నేహితులతో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న ప్రధాని
- సాధారణ కార్యక్రమాలకు భిన్నంగా మోదీ వ్యక్తిగత ఫొటోలు వైరల్
- మోదీ పోస్టుకు నెటిజన్ల నుంచి విశేష స్పందన
- స్నేహపూర్వకంగా కనిపిస్తున్న చిత్రాలతో ప్రత్యేక ఆకర్షణ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా మరో ఆసక్తికరమైన పోస్టును పంచుకున్నారు. తన స్నేహితులతో కలిసి ఉన్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, వారితో గడిపిన ఆహ్లాదకరమైన క్షణాలను గుర్తుచేసుకున్నారు.
ప్రధాని మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ ఫొటోలను అభిమానులు, అనుచరులతో పంచుకున్నారు. సాధారణంగా అధికారిక కార్యక్రమాలు, ప్రభుత్వ సమావేశాలు, విదేశీ పర్యటనలకు సంబంధించిన చిత్రాలను షేర్ చేసే మోదీ.. ఈసారి స్నేహితులతో ఉన్న ఫొటోలను పోస్ట్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.
ఈ పోస్టుకు నెటిజన్ల నుంచి స్పందన లభిస్తోంది. ప్రధాని వ్యక్తిగతంగా, స్నేహపూర్వకంగా కనిపిస్తున్న ఈ చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



# సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా

- సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా
- వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా అడ్డుకున్నారని ఆరోపణ
- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని విమర్శ
- వందేమాతరాన్ని అవమానించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఇటువంటి చర్యలు సిగ్గుచేటని అమిత్ షా వ్యాఖ్య
- రాజస్థాన్ చిత్తోర్‌గఢ్ ర్యాలీలో కాంగ్రెస్‌పై విమర్శలు
- అమిత్ షా పర్యటనకు ముందు విద్యార్థులు, కాంగ్రెస్ నేతల అదుపు
- పేపర్ లీక్‌లు, విద్యార్థులపై దాడులపై నిరసనకు ప్రయత్నం
- అరెస్టులకు నిరసనగా పోలీస్ స్టేషన్ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు,



2లో

# దేశ భద్రత విషయంలో రాజీ లేదు: బండి సంజయ్



దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) శిక్షణ కేంద్రంలో గార్డ్స్ కుటుంబాల కోసం నిర్మించిన 48 గృహ సముదాయాలను ఎన్ఎస్‌జీ డైరెక్టర్ జనరల్ సంజయ్ సింఘాల్‌తో కలిసి కేంద్ర మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో అక్రమ వలసలను నిరోధించడంతోపాటు ఉగ్రవాదులు, తీవ్రవాదుల నిర్మూలనలో ఎన్ఎస్‌జీ కమాండోలు, ఇతర జవాన్ల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నిరంతరం సరిహద్దుల్లో దేశ భద్రతను కాపాడుతున్న జవాన్ల కుటుంబాలు సురక్షితంగా.. సౌకర్యంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని... సరిహద్దు భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నిఘా వ్యవస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు.

2లో

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

## సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులతో క్యూలైన్లు కిటకిట

- రింగురోడ్డు నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు భక్తుల క్యూ
- సర్వదర్శనానికి సుమారు 14 గంటల సమయం
- రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల్లో దర్శనం
- భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు అందజేత
- శనివారం శ్రీవారిని దర్శించుకున్న 90,293 మంది భక్తులు
- హుండీ కానుకలు రూ.3.81 కోట్లు
- వసతి గదుల కోసం కొనసాగుతున్న భక్తుల రద్దీ
- రింగురోడ్డులో భక్తుల రద్దీ

2లో




# జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్‌కు తీరికలేదా?:

## ఎంపీ కలిశెట్టి



2లో

అమరావతి: స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగురవేసేందుకూ వైకాపా అధ్యక్షుడు జగన్‌కు తీరిక లేదా? అని తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు.

# రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొని యువతి మృతి



2లో

రెజిమెంటల్ బజార్: తల్లిదండ్రులతో కలిసి రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొన్న ఘటనలో ఓ యువతి మృతి చెందింది.

# కేసీఆర్ సభకు రావాలి..

# సూచనలివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

## ‘ఫ్యామిలీ జస్టిస్’కు బదులు ‘సోషల్ జస్టిస్’ చేస్తున్నాం: సీఎం




- సెప్టెంబర్ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలి
- కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు సభకు రావాలని పిలుపు
- కేసీఆర్ అనుభవం, సలహాలు, సూచనలు మాకు అవసరం
- పరకాలలో రూ.484 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 100 పడకల ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల ప్రారంభం
- నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలతో సమయం వృథా చేసుకోవద్దు
- నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తాం

పరకాల: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాలలో రూ.484 కోట్లతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వంద పడకల ఆస్పత్రితో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని.. కేసీఆర్ కూడా హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. “బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చిద్దామని కేటీఆర్, హరీశ్‌రావు కోరుతున్నారు. సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. కేసీఆర్‌తో పాటు వారిద్దరూ సభకు రావాలి.

2లో



2లో

# కాల్వలోకి దూసుకెళ్లిన కారు..

## నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

తణుకు: పశ్చిమగోదావరి జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాల్వలోకి కారు దూసుకెళ్లిన ఘటనలో నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతిచెందగా.. ఒకరు గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఇరగవరం మండలం అయితంపూడి లాకుల సమీపంలో ఆదివారం ఉదయం అదుపు తప్పిన కారు నరసాపురం పంట కాలువలోకి దూసుకెళ్లింది.

# ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు మామను కొట్టి చంపేశాడు!



2లో

# సంపాదకీయం

## అర్థమవుతోందా ట్రంప్.. ఒడిస్సీ సందేశం!

ఎప్పుడూ కయ్యానికి కాలుదువ్వే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ చల్లటి కబురు చెప్పారు. ఇరాన్‌తో యుద్ధం త్వరలో ముగిసిపోతుందన్నదే ఆ చక్కటి మాట! అంతర్జాతీయ సమాజం కోరుకుంటున్నదే అది కదా! ఆ యుద్ధ పరిసమాప్తినే సమస్త దేశాలూ ఆకాంక్షిస్తున్నాయి. ప్రపంచ ప్రజలూ అందుకోసమే ప్రతీక్షిస్తున్నారు. కళారూపాలు ఆ ఆరాటాన్నే వ్యక్తం చేస్తున్నాయి, ప్రతిబింబిస్తున్నాయి. ఇదిగో, ఈ మధ్యే విడుదలై ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ' కూడా మానవాళి అభిమతాన్ని చెప్పకనే చెప్పింది: యుద్ధం వద్దు, శాంతి ముఖ్యం. ఇంతకుముందు 'ఇంటర్ స్టెల్లార్', 'ఓపెన్ హైమర్' వంటి సినిమాలతో చలనచిత్ర జగత్తులో తనకంటూ ఒక విశిష్ట స్థానాన్ని సృష్టించుకున్న క్రిస్టోఫర్ నోలన్ ఈ 'ఒడిస్సీ' దర్శకుడు. మౌఖిక సంప్రదాయంలో ప్రజల నోళ్లలో నానుతున్న ఒక గ్రీక్ పుక్కిటపురాణాన్ని తన 'ఒడిస్సీ'కి కథగా నోలన్ ఎంచుకున్నాడు. అసలు నిజంగా ఉన్నాడో లేడో తెలియని ప్రాచీన గ్రీక్ వాగ్గేయకారుడు హోమర్ మూడువేల సంవత్సరాల క్రితం రాసినట్టు చెబుతున్న 'ఒడిస్సీ' అనే కావ్యం ఈ నాటి అత్యాధునిక డిజిటల్ ప్రపంచంలో ఐమాక్స్ ఫార్మాట్‌లో చలనచిత్రంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదొక కళాత్మక విచిత్రం. సౌందర్యాత్మక విచిత్రమది.

నోలన్ 'ఒడిస్సీ'లో ఉద్రూతలూగించే దృశ్యాలు లేవు. భయంకరమైన యుద్ధాలు లేవు. సినిమా విజయానికి సాధారణంగా కావలసిన పటాటోపం కూడా ఏమీ లేదు! అయినప్పటికీ, లేదా అందువల్లే ఈ 'ఒడిస్సీ'కి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇందుకు ఒక కారణం అంతకుముందు తెలిసినా తెలియకపోయినా స్వభావరీత్యా కథ సార్వజనీనం కావడమే. ఆ కథ ప్రతి దేశ చరిత్రతోనూ ఎంతో కొంత ప్రాసంగికత కలిగి ఉండడం మరో కారణం. మరీ ముఖ్యంగా ఈ చిత్ర కథనంతో ప్రేక్షకులు ఏదో ఒక దశలో తమను తాము గుర్తించగలగడం! జీవితంలో చాలా సాధించేశాం అనుకున్న తర్వాత ఇంకా ఏముంది సాధించడానికి అన్న మీమాంస మొదలవుతుంది, లేదా జీవన పోరాటంలో మన చుట్టూ ఉన్న మనవాళ్లు చివరివరకూ ఉంటారని ఆశిస్తే వారంతా పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆకస్మికంగా మనకు దూరం కావచ్చు. విజయ తీరాలు దాటేసిన తర్వాత ఒంటరిగా మిగిలిపోవచ్చు, ఎటుపోవడానికీ పాలుపోని సమయంలో అనూహ్యంగా ఎవరో వచ్చి కాసింత బాసటగా నిలవచ్చు. జీవితంలో ఏదో సాధించడానికి ఎక్కడెక్కడికో ఒంటరి ప్రయాణం చేస్తుంటే ఇంటివాళ్ల పరిస్థితి జ్ఞప్తికి వచ్చి మానసికంగా అశాంతికి గురి కావచ్చు; తీరా ఇంటికి వచ్చాక మనవాళ్లకు మనమే సుదూరతీరాల నుంచి వచ్చిన అపరిచితుల్లా కనిపించవచ్చు... ఈ దశలన్నిటినీ 'ఒడిస్సీ' చిత్రంలోని కథానాయకుడు ఒడిస్సియస్ అనుభవిస్తాడు. ఇటువంటి అనుభవాలు ఆధునిక జీవితంలో సైతం మనకూ ఎదురుకావచ్చు. అటువంటి స్థితిలోనే ప్రేక్షకులు ఒడిస్సియస్‌లో తమను తాము చూసుకుంటారు. ఆ పాత్రతో తాదాత్మ్యం చెందుతారు.

హోమర్ 'ఒడిస్సీ' కథ దాదాపు అందరికీ తెలిసిందే. స్థూలంగా-- ఇథాకా రాజ్యానికి రాజు ఒడిస్సియస్. లాటరీ ద్వారా సైనికులను ఎంచుకుని యుద్ధానికి బయలుదేరుతాడు. శత్రు దుర్భేద్యమైన ట్రాయ్ (నేటి తుర్కియే దేశంలో ఉండేదని చరిత్రకారులు నిర్ధారించారు) నగరాన్ని జయించలేకపోతాడు. ట్రాయ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఒక అద్భుతవ్యూహాన్ని ఒడిస్సియస్ రూపొందిస్తాడు. దాని ప్రకారం ఒక పెద్ద కొయ్య గుర్రాన్ని తయారు చేయించి తాను సహా ముఖ్యమైన సైనికులను అందులో దాక్కోపెడతాడు. ఇదో కుతంత్రం. సముద్రం ఒడ్డున సగం మట్టిలో కూరుకుపోయినట్టున్న ఆ కొయ్య గుర్రం గురించి ట్రాయ్ సైనికులు ఆరా తీస్తారు. పోతూ పోతూ ప్రత్యర్థులు దీన్ని బహుమతిగా ఇచ్చి వెళ్లారని తమ సైనికునితోనే ఒడిస్సియస్ చెప్పిస్తాడు. అప్పటికే శత్రువులు వెన్ను చూపారన్నట్టు ఒక కథ అల్లుతారు. శత్రువు ఇచ్చింది తీసుకోవాలా, వద్దా అన్న మీమాంస తర్వాత కొయ్య గుర్రాన్ని ట్రాయ్ నగరంలోకి తాళ్లతో గుంజుకుంటూ తీసుకువెళ్తారు. ఆ కాళరాత్రి... ట్రాయ్ సైనికులు నిద్రపోతున్న సమయంలో కొయ్య గుర్రంలో దాక్కున్న ఒడిస్సియస్ బయటకు వచ్చి, ట్రాయ్ కోట తలుపులు తీయించి, తనవారిని లోపలకు రప్పిస్తాడు. ట్రాయ్‌కు వ్యతిరేకంగా యుద్ధ భేరీ మోగిస్తాడు. ఆ అధర్మయుద్ధంలో విజయం సాధిస్తాడు. ఇదంతా పదేళ్లపాటు జరిగే ఒక కథ.

ఆ తర్వాత జరిగేదే అసలు కథ. సమాజానికి, జీవితానికి, జీవికకూ ఒక నీతి ఉండాలి. అలాగే యుద్ధానికి కూడా ఒక నీతి ఉండాలి. ఈ నీతి అలిఖితం. కానీ ఒడిస్సియస్ ఇవేమీ పాటించలేదు. అధర్మ యుద్ధం చేసి, సహచరులను పోగొట్టుకుంటాడు. జీవితంలో పదేళ్లు కోల్పోతాడు. మనశ్శాంతి కరువవుతుంది. మిగిలిన కొద్దిపాటి సైనికులతో చివరికి ఇంటి ముఖం పడతాడు. మార్గమధ్యంలో ఆహారం కోసం ఆగినప్పుడు భారీ కాయం గల సముద్రుని కొడుకు ఏకాక్షి మగత నిద్రలో ఉండగా, అతని కన్ను పొడిపించి, అంధుణ్ణి చేస్తాడు. అది కూడా ముఖాముఖి పోరాటం కాదు. కుట్ర కార్యమది. పోతూ పోతూ ఒడిస్సియస్ అహంకారంతో కళ్లు మూసుకుపోయి, విజయగర్వంతో నేనెవరో తెలుసా, ఇథాకా రాజు ఒడిస్సియస్‌ని అని తన గుర్తింపు బయటపెడతాడు. కన్నుపోయిన సముద్రుని కుమారునికి ఈ మాత్రం సమాచారం చాలు, ప్రతీకారం తీర్చుకోవడానికి! తన కళ్లు పోగొట్టిన ఒడిస్సియస్ మీద పగ తీర్చుకోమని తండ్రి పొసైడన్‌ను అభ్యర్థిస్తాడు. పుట్టలో వేలు పెడితే చీమలు కుట్టవూ? మరి సముద్రుడు అంతటివాడికి ఆగ్రహం తెప్పిస్తే...?! సముద్రుడు ఆగ్రహోదగ్రుడు అవుతాడు. అతడి ఆగ్రహంతో కడలి కల్లోలమైపోతుంది. ఒడిస్సియస్‌తో పాటు ఉన్న సైనికులు శాపగ్రస్తులై తనువు చాలిస్తారు. యుద్ధనౌకలు తుత్తునియలైపోతాయి. అంతటా ప్రతికూల పరిస్థితులు. ట్రాయ్ యుద్ధానికి ముగింపు పలికి ప్రశాంతంగా ఇంటికి చేరవలసిన ఒడిస్సియస్‌కు మరో పదేళ్ల కాలం యావత్తూ మొత్తం చీకటే. ప్రకృతి ధర్మాన్ని పాటించకపోతే ఎంతటివారికైనా శిక్ష అనివార్యం. అభిజాత్యం మనిషిని వివేకశూన్యుని చేస్తుంది. ఒడిస్సియస్ విషయంలో జరిగింది అదే. సముద్రుని కోపానికి గురై తొలుత సహచరులను కోల్పోతాడు. పిదప తనను తానే కోల్పోతాడు. జ్ఞాపకశక్తి నశించి దారి తెన్నూ లేకుండాపోతాడు. అయితే ఆ మనిషిలో ధైర్యసాహసాలతో పాటు వివేచనా జ్ఞానమూ ఉన్నది. సంస్కారంతో పాటు లోకనీతిని అప్పుడప్పుడైనా పాటించవలసిన విధ్యుక్త ధర్మం అతన్ని వెన్నంటి నడిపిస్తుంటుంది. మనిషి మనుగడకు పంచేంద్రియాలు ఎంత ముఖ్యమో, ఈ ప్రపంచం ప్రశాంతంగా తన మానాన తాను నడవడానికి పంచ భూతాలు అంతకంటే ఇంకా ఎక్కువ ముఖ్యమన్నది నాగరిక సమాజంలో అనుభవంలోని విషయమే. దర్శకుడు నోలన్ ఈ చిత్రం ద్వారా చెప్పిన సత్యాలు: యుద్ధ రూపంలోనో, విశృంఖల జీవన విధానం వల్లనో ప్రకృతికి తూట్లు పొడిస్తే, ఆ ప్రకృతి మౌనంగా చూస్తూ కూర్చోదు; మనిషిని మళ్లీ మంచి చెడుల తర్కం వైపు నడిపించి, విధ్వంసం నుంచి విముక్తమై నాగరికతను పునర్నిర్మించుకునేట్టు చేస్తుంది; అందుకు ఆధునిక మానవ జీవనం చాలా మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ మాటలకు పర్యాయ పదాలు అన్నట్టు నోలన్ ఇందులో ఐదు పాత్రలను తీర్చిదిద్దాడు. ఈ ఐదూ స్త్రీ పాత్రలు కావడం విశేషం. అవి పంచభూతాలకు ప్రతిరూపాలు... భూమ్యాకాశాలు, నీరు, నిప్పు, గాలి. ఒడిస్సియస్ భార్య పెనెలోప్ భూమికి ప్రతిరూపం. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఇరవై ఏళ్ల పాటు సహనంతో రాజ్యాన్ని నడిపిస్తుంది. అలాగే మిగిలిన పాత్రలు. భూమికి కోపం వస్తే భూకంపం పుట్టించదా? ఆకాశానికి మనిషి చిల్లు పెడితే ఏమవుతుంది? ఓజోన్ పొరకు రంధ్రం పడుతుంది. నిప్పును సరిగ్గా వాడుకుంటే జ్ఞాన దీపం వెలిగిస్తుంది. అదే విధ్వంసానికి వాడితే సర్వనాశనమే కదా. గాలి కూడా అంతే. సాధారణంగా ఉంచితే చల్లని గాలులు వీస్తాయి. లేదంటే చండప్రచండం. నోలన్ ఈ సత్యాల గురించి ఉపన్యాసాలు ఇవ్వడు, సందేశం అసలే ఇవ్వడు. కానీ సినిమా చూస్తున్న మనకు అర్థం అవుతుంది.

సాధారణంగా ఏ జానపద కథ అయినా సుఖాంతమే అవుతుంది. సినిమాలు మరింత సుఖంగా శుభం కార్డు వేయడం ఆనవాయితీ. అయితే నోలన్ 'ఒడిస్సీ' ఈ రకమైన సుఖాంతానికి భిన్నం. ఇథాకాకు ఒడిస్సియస్ తిరిగి రాక కోసం అతడి భార్య రాణి పెనెలోప్ ఎంతో ఓర్పుగా ఎదురు చూస్తుంటుంది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది.. సింహాసనం మీద కూర్చోకుండానే ఇరవై ఏళ్ల పాటు రాజ్య పాలన చేస్తుంది. భర్త తన చెంత లేకపోవడంపై అమితంగా బాధపడుతుంది. తన మీద కన్నేసిన వారిని చూపులతోనే అల్లంత దూరాన ఉంచుతుంది. తీరా రాజు

## దేశ భద్రత విషయంలో రాజీ లేదు: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నాయకత్వంలో కేంద్ర హోంశాఖ మార్గదర్శకత్వంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఆధునికీకరణతో పాటు జవాన్ల సంక్షేమానికి ఆధునిక గృహ వసతి, వైద్య సదుపాయాలు, పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు.

## జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్‌కు తీరికలేదా?:

మొదటి పేజీ తరువాయి

"జాతీయ జెండా ఎగురవేసేందుకూ జగన్ బద్ధకించారు. ఆస్పత్రిలో ఉన్న 84 ఏళ్ల సీతారావమ్మ జెండా పట్టుకుని దేశభక్తిని చాటారు. ఆమెను చూసి జగన్ సిగ్గుపడాలి. జాతీయ జెండా అంటే ఆయనకు ఎంత గౌరవమో నిన్నే తెలిసింది. జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు" - కలిశెట్టి అప్పలనాయుడు

"రౌడీలు, గంజాయి బ్యాచ్‌ను పరామర్శించేందుకు జగన్‌కు తీరిక ఉంటుందా? ఆయనకు అక్రమ సంపాదన అనే భావన తప్ప దేశభక్తి లేదు. జగన్‌లాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడు" - పంచుమర్తి అనురాధ

## రైలు దిగి పట్టాలు దాటుతుండగా.. మరో రైలు ఢీకొని యువతి మృతి

మొదటి పేజీ తరువాయి

ఈ విషాదకర ఘటన మౌలాలి రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సాయిఈశ్వర్ గౌడ్ కథనం ప్రకారం.. జనగామ జిల్లా నేరేడుమెట్లకు చెందిన ప్రకాశ్, జ్యోతి దంపతులు కొంతకాలంగా మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె మానస (20) నెల రోజుల క్రితమే నర్సు శిక్షణ పూర్తి చేసుకుంది.

కుటుంబ సభ్యులు కలిసి జనగామలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. మౌలాలి రైల్వేస్టేషన్ వద్ద తల్లిదండ్రులతో కలిసి రైలు దిగిన మానస.. రెండో నంబరు ప్లాట్‌ఫాం నుంచి 1వ నంబరుకు వెళ్లేందుకు పట్టాలు దాటుతుండగా అదే సమయంలో దూసుకొచ్చిన విశాఖ- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. రెప్పపాటులో జరిగిన ఈ విషాద ఘటనతో ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

## అస్సాం సీఎంకు బెదిరింపు.. నిందితుడి అరెస్టు



రూ.కోటి ఇస్తే అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ(ఎఅఝుత్ఝు దీఅంఝు ఘుతీఝు)ను హత్య చేస్తానని సామాజిక మాధ్యమంలో బెదిరించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. గువాహటి(+బఝుష్త్రుష్ఠఅ)లోని ఖానాపారా వెటర్నరీ అండ్ అగ్రికల్చరల్ మైదానంలో సీఎం హిమంత బిశ్వ శర్మ శుక్రవారం మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుండగా.. లైవ్ చాట్ సెక్షన్‌లో సదరు వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు.

పార్టీ కార్యాలయంలో.. మమతా బెనర్జీ సన్నిహితుడి ఆత్మహత్య

వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతడితోపాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ చాట్‌లో నిందితుడు పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని మొరిగావ్ జిల్లాకు చెందిన అబ్దుల్ ముతలెబ్‌గా గుర్తించారు.

## భోగాపురం విమానాశ్రయ అంతర్గత భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విజయనగరం రూరల్: భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఈనెల 17న విమాన సర్వీసులు ప్రారంభం కానున్న నేపథ్యంలో అరైవల్, డిపార్చర్ వద్ద వాహనాల పార్కింగ్, వీఐపీల వాహనాల పార్కింగ్, సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది చేపడుతున్న అంతర్గత భద్రత ఏర్పాట్లను ఎస్పీ ఏఆర్.దామోదర్ పర్యవేక్షించి, అధికారులకు భద్రతాపరమైన పలు సూచనలు చేశారు. విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ప్రధాన రహదారులు, జంక్షన్లు, పార్కింగ్ ప్రాంతాల్లో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించనున్నట్లు ఎస్పీ తెలిపారు. విమానాశ్రయం పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్, సీసీటీవీ పర్యవేక్షణ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా, డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడతామని, అత్యవసర పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు.

విమానాశ్రయం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం వైపు నుంచి వచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విమానాశ్రయ మార్గంలో బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి విమానాల్లో వచ్చేవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల వాహనాలు నిలిపే స్థలాలను, వీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించి, అధికారులకు ఎస్పీ ఏఆర్. దామోదర్ పలు సూచనలు చేశారు. అంతర్గత భద్రత విధులు నిర్వహించే సీఐఎస్‌ఎఫ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహించాల్సిన విధులు గురించి భద్రతాపరమైన సూచనలు చేశారు. ప్రయాణికుల లగేజ్‌లను, పాస్‌పోర్ట్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ప్రయాణికులు, లగేజ్ పట్ల ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ఎయిర్ పోర్ట్ ఆవరణలో భద్రత విధులు, ట్రాఫిక్, ఇమ్మిగ్రేషన్ విధులను నిర్వహించేందుకు త్వరలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బందిని నియమిస్తామని ఎస్పీ తెలిపారు.

అనంతరం, ఎయిర్ పోర్ట్ ఆవరణలోని వీఐపీ లాంజ్‌లను, వెయిటింగ్ లాంజ్, బ్యాగేజ్, కమాండ్ కంట్రోల్ ప్రాంతాలను పరిశీలించారు. ఎస్పీ వెంట భోగాపురం సీఐ కే.దుర్గా ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏవీ లీలారావు, ట్రాఫిక్ సీఐ రాము, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కేసీఆర్ సభకు రావాలి.. సూచనలివ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కేంద్ర మంత్రిగా, సీఎంగా విధులు నిర్వహించిన కేసీఆర్ అనుభవం, సలహాలు మాకు కావాలి. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఆదాయం సరిపోతోంది. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాం. ఈ 32 నెలల్లో మూడు రోజులైనా సెలవు తీసుకున్నానా?

యువత ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ సాధించుకున్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబం యువతను రెచ్చగొట్టింది. ఇటీవల తెలంగాణ భవన్‌లో చేపట్టిన రక్తదాన కార్యక్రమంలో కేటీఆర్, హరీశ్‌రావు ఒక్క చుక్క రక్తం ఇవ్వలేదు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు రక్తం ఇస్తే.. అమ్ముకుని రూ.కోట్లు సంపాదించారు.

నిరుద్యోగుల కోసం నేనున్నా..

నిరుద్యోగులు ధర్నాలు, ర్యాలీలు చేసి సమయం వృథా చేసుకోకండి. ధర్నాల్లో పాల్గొంటే కేసులతో భవిష్యత్ నాశనమవుతుంది. నిరుద్యోగుల కోసం నేనున్నా.. మీకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తా. కేసీఆర్.. 'ఫ్యామిలీ జస్టిస్' చేస్తే.. నేను సోషల్ జస్టిస్ చేశాను. కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబానికే లాభం.. నేను ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది" అని రేవంత్ అన్నారు

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ ఆదివారం కూడా కొనసాగింది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, నారాయణగిరి షెడ్లు నిండి రింగురోడ్డు, శిలాతోరణం నుంచి బాటగంగమ్మ ఆలయం వరకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. భక్తులను విడతలవారీగా సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు. వీరికి 14 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. క్యూలైన్‌లోని భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలను శ్రీవారి సేవకులు అందిస్తున్నారు. సర్వదర్శన క్యూలైన్లను ఎప్పటికప్పుడు తితిదే ఉన్నతాధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు అందిస్తున్నారు. రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. శ్రీవారిని శనివారం 90,293 మంది భక్తులు దర్శించుకున్నారు. హుండీ కానుకలు రూ.3.81 కోట్లు లభించాయి. వసతి గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. యాత్రికుల వసతి సముదాయంలో భక్తులు కిటకిట లాడుతున్నారు.

## సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా (సూఎత్ ూష్ఘుష్త) విమర్శలు గుప్పించారు. శనివారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా సోనియా (ూశీఅఋ +ఘుఅఎష్ట్రఱ) అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ కళ్లారా చూశారని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని మండిపడ్డారు. ఆ పార్టీని దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. వందేమాతరాన్ని (ఖుఅఎవ మీఘ్ఖుతీఖుఎ) అవమానించినందుకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు సిగ్గుచేటని విమర్శించారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**పోలీసుల అదుపులో విద్యార్థులు..**

అమిత్ షా పర్యటనకు ముందు కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు విద్యార్థులను రాజస్థాన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమిత్‌షా ర్యాలీ నేపథ్యంలో నిరసన చేపట్టడానికి విద్యార్థులతో పాటు ఇరవై నాలుగు మంది కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించారు. పేపర్ లీక్‌లు, ఢిల్లీలో విద్యార్థులపై దాడులపై కేంద్రమంత్రి స్పందించాలని డిమాండ్ చేస్తూ.. నిరసన చేపట్టారు. దీంతో వారిని అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. ఈ అరెస్టులకు నిరసనగా వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

## కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. నలుగురు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు. ఆదివారం సాయంత్రానికి నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరొకరి కోసం గాలిస్తున్నారు.

ఈ ప్రమాదంలో కోనసీమ జిల్లా మలికిపురం మండలం మోరికి చెందిన పోతుల లక్ష్మీభానువికాస్ (18), నాగిరెడ్డి దుష్యంత్ సాయి(18), చెరుకూరి రాజారాం చరణ్ (16), అమలాపురంలోని చాకూరుకి చెందిన నాగాబత్తుల సాయిసూర్యతేజ (19), పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలోని చింతపర్రుకి చెందిన వీరమల్లు సాయి వెంకటకిరణ్ (18) గల్లంతయ్యారు. ఆచంట మండలం వల్లూరుకి చెందిన మట్టా సంతోష్ ప్రాణాలతో బయటపడ్డాడు.

**కొనసాగుతున్న గాలింపు**

వీరంతా పెరవలిలో వివాహ వేడుకకు హాజరై తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. పెరవలి నుంచి నరసాపురం బయలుదేరగా మార్గంమధ్యలోని ఓగిడిలో స్నేహితుడిని కలిశారు. అక్కడి నుంచి అయితంపూడి మీదుగా వెళ్తుండగా నరసాపురం వైపు తిరిగే క్రమంలో లాకుల వద్ద కారు అదుపు తప్పి ఎదుట పంట కాలువలోకి దూసుకెళ్లింది. శనివారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో వర్షం పడుతుండగా ప్రయాణ సమయంలో ఎదురుగా ఉన్న కాలువను గమనించకపోవడంతో కారు నేరుగా కాలువలోకి దూసుకెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో కాలువలో నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో ప్రవాహ వేగానికి కారు సుమారు 100 మీటర్ల దూరం కొట్టుకుపోయింది. సంతోష్ చెట్టు కొమ్మను పట్టుకోవడంతో స్థానికులు కాపాడారు.

హుటాహుటిన పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల్లో భాగంగా అయితంపూడి లాకుల వద్ద భానువికాస్, మరికొంతదూరంలో సాయివెంకటకిరణ్, నెగ్గిపూడి లాకుల వద్ద దుష్యంత్ సాయి, మార్టేరు సమీపంలో సాయిసూర్యతేజ మృతదేహాలు దొరికాయి. రాజారాం చరణ్ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. చరణ్ మినహా మిగిలిన వారంతా నరసాపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. అందరూ 20ఏళ్లలోపు యువకులే కావడంతో ఇరు జిల్లాల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దన్నందుకు మామను కొట్టి చంపేశాడు!

మొదటి పేజీ తరువాయి

పూతలపట్టు: ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతుండడంతో అడ్డుచెప్పినందుకు ఆగ్రహంతో ఓ వ్యక్తి మామను కొట్టి చంపాడు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేట అగ్రహారంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఓ కాలనీకి చెందిన అశోక్ (35) ఆన్‌లైన్‌లో తరచూ వీడియో గేమ్‌లు ఆడేవాడు. దీంతో మామ సుబ్రహ్మణ్యం (65) మందలించారు. ఆగ్రహానికి గురైన అశోక్.. ఒక్కసారిగా మామపై పిడిగుద్దులతో దాడి చేశాడు. ఆ దెబ్బలకు తాళలేక సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలింపు చేపట్టినట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు.

# వేములవాడకు చేరుకున్న తిరంగా విహార్ యాత్ర

**- విహెచ్‌పి, బజరంగ్ దళ్ కార్యకర్తల ఘన స్వాగతం**



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 16
దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం మరియు 'వందేమాతరం' గీత ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'తిరంగా విహార్ యాత్ర' ఆదివారం వేములవాడకు చేరుకుంది. సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ వీర్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర, కొండగట్టు హనుమాన్ దేవాలయం మీదుగా కరీంనగర్ దుర్గాభవాని ఆలయానికి బయలుదేరింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చేరుకున్న విశ్వహిందూ పరిషత్ (ఎన్టా), బజరంగ్ దళ్ మహంకాళి జిల్లా కార్యకర్తలకు స్థానిక విహెచ్‌పి, బజరంగ్ దళ్ నాయకులు, ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ తిరంగా విహార్ యాత్రలో సుమారు 40 ద్విచక్ర వాహనాలపై 80 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు ధరించి, "వందేమాతరం", "జై హింద్" నినాదాలతో హోరెత్తిస్తూ సాగిన ఈ బైక్ ర్యాలీ పట్టణంలో దేశభక్తిని, హిందూ ధర్మ చైతన్యాన్ని, జాతీయ ఐక్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావుతో పాటు నాయకులు గుండోజీ గోపాల్, గన్నమనేని ప్రదీప్ రావు, విశాల్ కుమార్, సాయికృష్ణ, వల్లకట్ల సుకుమార్, వెదిరె రాంరెడ్డి, కడవ సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే మండల పరిషత్ లో ప్రజావాణి కార్యక్రమం

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎంపీడీవో విజ్ఞప్తి**



ముస్తాబాద్/ ఆగస్టు 16 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నేడు సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించే,ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి లచ్చాలు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కొరకు దూరప్రాంతాలకు జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా సమయం వృధా కాకుండా అందుబాటులో ఉండే విధంగా నేటి నుండి ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు సమయపాలన పాటించి కార్యక్రమానికి హాజరై మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారన్నారు

# ముస్తాబాద్ మండలంలో కంకర టిప్పర్, బైక్ ఢీ...

**- మల్లారెడ్డిపేట వాసి యాదిరెడ్డి అక్కడికక్కడే మృతి, మరొకరికి తీవ్ర గాయాలు..**





ముస్తాబాద్ మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 16
ముస్తాబాద్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గూడెం--అవునూరు మార్గమధ్యంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం కంకర టిప్పర్‌ను ఒక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన యాదిరెడ్డిగా గుర్తించారు. ప్రమాదంలో మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ప్రశాంత్ తక్షణమే ఘటనాస్థలానికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు, ఇతర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఎస్సై జ్యోతి కి ప్రశంస పత్రం అందజేత

**- శాంతి భద్రతల పరిరక్షణకు**



ముస్తాబాద్/ ఆగస్టు16 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఇటీవల కాలంలో ముస్తాబాద్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షిస్తూ చట్టాన్ని రాజ్యాంగబద్ధంగా అమలు చేస్తూ మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందించి నందుకు గాను ఎస్ ఐ జ్యోతి కి ప్రశంస పత్రాన్ని 80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ఎస్సై జ్యోతి తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ప్రసాద్



ముస్తాబాద్/ ఆగస్టు16 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సబర్డినేట్ ఒక విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ కు 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన వేడుకల సందర్భంగా ఉత్తమ సేవల గాను ప్రసాద్ కు ఉత్తమ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది .ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ అధికారి మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

# వేములవాడలో కట్టుకున్న భర్త ఇంటి ముందే పురుగుల మందు డబ్బాతో భార్య ధర్నా

**- కన్నీటి పర్యంతమైన బాధితురాలు వైష్ణవి...**
**తనకు న్యాయం చేయాలని డిమాండ్**
**- భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన**



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 16
వేములవాడ పట్టణంలోని 12వ వార్డు సాయి నగర్ లో కట్టుకున్న భర్త ఇంటి ముందు భార్య పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగింది. మేడిపల్లి మండలం కల్వకుంట గ్రామానికి చెందిన వైష్ణవి అనే మహిళకు, సాయి నగర్ కు చెందిన ఓ వ్యక్తితో గత ఏడాది కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం జరిగింది. అయితే నాలుగు నెలల క్రితం ఆడపిల్ల జన్మించినప్పటి నుండి భర్త, తమను పట్టించుకోవడం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తనను అత్తగారింట్లోకి రానివ్వకపోవడంతో చేసేదేమీ లేక పురుగుల మందు డబ్బాతో భర్త ఇంటి ముందు నిరసనకు దిగి, తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తుంది..

# ఉపాధి హామీ కూలీల( వి బి జి రాంజీ ) సేవకు ఉత్తమ ప్రశంస పత్రం



**- ముస్తాబాద్ ఏపీవో ఆనంద్**

ముస్తాబాద్/ ఆగస్టు 16 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈనాటి వి బి జి రామ్ జి పథకంలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఏపీవో ఆనంద్ కు 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వి బి జీ రాంజీ పథకంలో కూలీలకు ఉత్తమ సేవలు అందించినందుకు గ్రామాల్లో అభివృద్ధి పథకంలో నిర్వహించే పనులలో నాణ్యత ప్రమాణాలను లోటు లేకుండా సేవలందించినందుకు గాను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల సందర్భంగా ఉత్తమ సేవల గాను ఉత్తమ ప్రశంస పత్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ముస్తాబాద్ ఏపీఓ ఆనంద్ అందుకోవడం జరిగింది .ఈ సందర్భంగా మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్స్ రాంజీ పథకంలోని పని చేసి కూలీలు శుభాకాంక్షలు తెలిపారు

# కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో కత్తిపోట్ల కలకలం..



కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 16
శివరాత్రి అజయ్ అనే వ్యక్తిపై సురేష్ అనే వ్యక్తి కత్తితో కిరాతక దాడి చేసినట్టు స్థానికుల సమాచారం..ఈ దాడిలో అజయ్‌కు తీవ్ర గాయాలు, బయటకు వచ్చిన కడుపులోని పేగులు..పరిస్థితి విషమంగా ఉండటంతో సిరిసిల్ల నుంచి కరీంనగర్‌కు తరలింపు..ఘటన స్థలానికి చేరుకున్న కోనరావుపేట పోలీసులు వివరాలు సేకరించారు..ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది...

# దళితులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**-రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్**
**-మాట తప్పిన ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు**



ప్రజాదివాస్
కామారెడ్డి దళితులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందని, మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ క్లబ్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన విమర్శించారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన కార్పొరేషన్ల ద్వారా ఇప్పటివరకు అర్హులకు తగిన నిధులు అందించలేదని అన్నారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యారంగం, విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు అండగా ఉంటామని, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఆర్థికంగా చేయూత అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని వంగపల్లి శ్రీనివాస్ విమర్శించారు.దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సల్లూరి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పొట్టిగిని శంకర్, రాజనర్సు, శైలజ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు పోతుర్తి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పార్థివ వాహన సేవలకు నిధుల కొరత..?

(నమస్తే ఇందూర్) బాన్సువాడ ప్రతినిధి । ఆగస్టు 16
పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచిన సేవలు నిలిచిపోయే ప్రమాదం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మృతి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారి మృతదేహాలను స్వగ్రామాలకు లేదా ఇంటికి తరలించడం ఆర్థిక భారంగా మారుతోంది. ఇదే అదునుగా ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, పేదలకు ఉపశమనంగా అప్పటి ప్రభుత్వం 2016 నవంబర్‌లో పార్థివ వాహనాల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ సేవలు ప్రారంభమైనప్పటి నుంచి ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగకరంగా మారాయి. అయితే గత రెండేళ్లుగా పార్థివ వాహనాల నిర్వహణ సంస్థకు ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు విడుదల కాకపోవడంతో సేవలను కొనసాగించడం కష్టతరంగా మారినట్లు సమాచారం.వాహనాల సిబ్బంది జీతాలు, డీజిల్, వాహనాల మరమ్మతులు, ఇతర నిర్వహణ ఖర్చులకు సంబంధించిన నిధులు సకాలంలో అందకపోవడంతో సిబ్బందికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సేవల్లో పనిచేస్తున్న సిబ్బంది సైతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే కావడంతో జీతాలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.ఈ సమస్యను నిర్వహణ సంస్థ అధికారులు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పార్థివ వాహనాల సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం.108, 102 సేవలపైనా ఆందోళన ఇదే నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 108, 102 అత్యవసర సేవలకు కూడా నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నట్లు ఉద్యోగులు, అధికారులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ఆ సేవల నిర్వహణ కూడా




కష్టతరమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యంత అవసరమైన పార్థివ వాహనాలు, 108, 102 వంటి ప్రజా సేవలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేసి సిబ్బంది జీతాలు, డీజిల్, వాహనాల నిర్వహణ ఖర్చులను భరించేలా చర్యలు తీసుకుని సేవలు నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# డా. ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**- రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డా. ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభం**
**- ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం**




ప్రజాదివాస్
హైదరాబాద్: సనత్‌నగర్‌లో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డా. ఎంసీఆర్ టిమ్స్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం పరిశీలించారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డా. ఎంసీఆర్ టిమ్స్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో హాస్పిటల్ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆరోగ్యశాఖ, పోలీస్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, సమాచార పౌర సంబంధాల శాఖ, ట్రాఫిక్ పోలీస్ తదితర శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వైద్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఇతర అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.కార్యక్రమ వేదిక, ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ, ప్రజల రాకపోకలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి అధికారులతో సమీక్షించారు.ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ట్రాఫిక్ పోలీసులను మంత్రి ఆదేశించారు. వాహనాల పార్కింగ్, అతిథులు, ప్రజాప్రతినిధుల రాకపోకలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పోలీస్, ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమ ప్రాంగణంలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, బందోబస్తు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలను ముందుగానే పరిశీలించాలని సూచించారు.అదేవిధంగా హాస్పిటల్ పరిసరాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.“డా. ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభోత్సవం తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగంలో ఒక ముఖ్యమైన కార్యక్రమం. ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి” అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డా. ఎంసీఆర్ టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఐడీపీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీ అశోక్ రెడ్డి, అదనపు డీసీపీ (ట్రాఫిక్) వేణుగోపాల్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద బీటెక్ విద్యార్థికి ఆర్థిక చేయూతనిచ్చిన, తొగరు చెన్నారెడ్డి



ప్రజాదివాస్
చెన్నారావుపేట: జల్లి రూరల్ మండల పరిధిలోని జల్లి గ్రామం, బోడతండాకు చెందిన బోడ నగేష్ అనే విద్యార్థికి హైదరాబాద్‌లోని ప్రముఖ ఎంజిఐటి కళాశాలలో బీటెక్ చదివేందుకు సీటు లభించింది. అయితే కుటుంబంలో ఉన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు కొనసాగించడం భారంగా మారడంతో, విద్యార్థి తండ్రి బోడ రవి చెన్నారావుపేట మండల పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డిని సంప్రదించారు.ఈ విషయమై స్పందించిన ఆయన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, విద్యార్థి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో “కీర్తిశేషులు” తొగరు విజయ-గోవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి పేరు పై సామాజిక సేవా దృక్పథంతో రూ.4000 (నాలుగు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ కుటుంబం కష్టకాలంలో ఉన్న సందర్భంలో అండగా నిలిచిన,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మరియు తొగరు చెన్నారెడ్డి కి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదవత్ విజేందర్,అంబాల శ్రీనివాస్, బోడ మోతిలాల్, కుర్ర మోహన్,నూనె స్వామి, మంద శంకర్, రాధారపు వీరస్వామి, యాట శరత్, ఆరే శేఖర్, భాష రవి,స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్లియర్ విజన్ ఆప్టికల్స్ షాపును ప్రారంభించిన అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందజేయబడిన మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)**



ప్రజాదివాస్
ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండల్,జోగిపేట పట్టణంలో గల గంజ్ ఎదురుగా క్లియర్ విజన్ ఆప్టికల్స్ షాప్ ప్రారంభం షకీల్ భాయ్ ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) మహమ్మద్ యూసుఫ్, ఖురేషి టి వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆబిద్, కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ జి షాన్,మున్సిపల్ కౌన్సిలర్ కోషికే రాజశేఖర్ సీనియర్ నాయకులు 18 వార్డు అనిల్ కుమార్ 17 వ వార్డు సైలాన్ 9 వార్డు నాయకులు ప్రదీప్ గౌడ్ ఆత్మకమిటి డైరెక్టర్ ఖాలేదు ఇతర పెద్దలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# సీ.ఎం. రేవంత్ రెడ్డి కి సన్మానం చేసిన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూనవనిత వైస్ చైర్మన్ షఫీ

ప్రజాదివాస్



సంగారెడ్డి సీ.ఎం పర్యటనలో టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు డి ఐ సి సి చైర్మన్ నిర్మలా రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సంగారెడ్డి మునిసిపల్ వైస్ చైర్మన్ షఫీ శాలువాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,వివేక్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం.

- చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని సూచన.
- మణుగూరు మండల అధ్యక్షుడిగా సయ్యద్ రమీజ్ రాజా బాధ్యతలు.



ప్రజాదివాస్
హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.కార్యక్రమానికి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్, ఐ ఎల్ పి ఏ స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనపరెడ్డి గోపికృష్ణ, అడిషనల్ జిల్లా వైద్య అధికారి ప్రతాప్, జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, నేషనల్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యనమల రుక్మిణి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాల్వ సుధాకర్ రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ రామదాసు నాయక్, జిల్లా కన్వీనర్ మాతంగి రాధ, జిల్లా ఇన్‌చార్జ్ గడ్డం సామ్యూల్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు సంగు రాజేష్, మణుగూరు మండల అధ్యక్షుడు సయ్యద్ రమీద్ రాజా, అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు ఎస్.కె. అబ్బాస్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# గ్రామాల్లో మట్టి రోడ్ల మంజూరుకు అధికారులను కోరిన కాట కుమారస్వామి

ప్రజాదివాస్




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చోట్ల మట్టి రోడ్లను మంజూరు చేసి పనులు చేపట్టాలని వరంగల్ జిల్లా సమాచార పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాట కుమారస్వామి అధికారులను కోరారు.గ్రామాల్లో అనేక ప్రాంతాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ భూములకు వెళ్లే దారులు, గ్రామంలోని అంతర్గత రహదారులు, నివాస ప్రాంతాలకు వెళ్లే మార్గాలను గుర్తించి అవసరమైన చోట మట్టి రోడ్లను మంజూరు చేయాలని కోరారు.ఈ అంశంపై ముందుగా గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ఎంపీడీవోలను సంప్రదించి, గ్రామంలో రోడ్ల అవసరాన్ని పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరుతున్నట్లు కాట కుమారస్వామి తెలిపారు. అనంతరం అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతుల ప్రకారం సంబంధిత శాఖల ద్వారా పనులు చేపట్టాలని కోరారు.అలాగే గ్రామంలో ఇప్పటికే ఉన్న రోడ్ల పరిస్థితి, కొత్తగా మట్టి రోడ్లు అవసరమైన ప్రాంతాలు, గతంలో మంజూరైన రోడ్డు పనులు, వాటికి కేటాయించిన నిధులు, పనుల పురోగతి వంటి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా గ్రామంలోని అవసరమైన ప్రాంతాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, అర్హత ఉన్న రోడ్లకు త్వరితగతిన మంజూరు ఇవ్వాలని కాట కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.

# సీఎం పర్యటనకు ఇంత భయమా బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

- ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

ప్రజాదివాస్
ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల పర్యటన నేపథ్యంలో ఆత్మకూర్ మండలంలో బీజేపీ నాయకులను,ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని, ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పర్యటనకు బీజేపీ నేతలను చూసి ఇంత భయమా అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే బీజేపీ నాయకులను పోలీసులతో ముందస్తుగా అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు.ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేసి దామెర పోలీస్ స్టేషన్లో లో పెట్టినారు ఇంత నిరంకుశ పాలనను ఎప్పుడూ చూడలేదు ఎన్నికల సందర్భంగా ఎందుకు హామీలు ఇవ్వాలి ఇప్పుడు ఎందుకు భయపడాలి ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకం కలిగించని బీజేపీ నాయకులను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. “ప్రశ్నించే బీజేపీ గొంతును అరెస్టులతో అణచివేయాలని చూస్తే అది కాంగ్రెస్ ప్రభుత్వ భ్రమ మాత్రమే. ఒక్క బీజేపీ కార్యకర్తను అరెస్టు చేస్తే వందల గొంతులు ప్రశ్నిస్తాయి.” అని శ్రీకాంత్ రెడ్డి ఘాటుగా అన్నారు.పోలీసులను అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకులను భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతుందని హెచ్చరించారు.“అరెస్టులు చేయండి... నిర్బంధాలు చేయండి... కానీ బీజేపీని ఆపడం మీ వల్ల కాదు. ప్రజల పక్షాన ప్రశ్నించడం మా హక్కు... ప్రజల కోసం పోరాడటం మా బాధ్యత.”ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ భయాన్ని,




అసహనాన్ని, నిరంకుశ వైఖరిని బహిర్గతం చేసిందని శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు.అరెస్టులతో బీజేపీని ఆపలేరు అణచివేతతో మా పోరాటాన్ని ఆపలేరు ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం ఆగదు అరెస్ట్ అయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం నీరుకుల్ల సర్పంచ్ తడక నీరజ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఎండి బాబుమియా బిజెపి జిల్లా నాయకులు ఎక్స. ఎంపీటీసీ మానగాని శంకర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివ ప్రసాద్ అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

# బిచ్కుందలో ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు..

-నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి
-భారీగా తరలివచ్చిన ప్రజలు

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని డీబీఎల్ ప్రాంగణంలో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అర్చన కుమార్తె వివాహ విందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివాహ వేదిక వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, నాయకులు ఘన స్వాగతం



పలికారు. అనంతరం నూతన వధూవరులను సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు ఈ వివాహ విందు కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నలుమూలల నుంచి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ విందు సందర్భంగా అతిథులకు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీఎం రాకతో బిచ్కుందలో సందడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిచ్కుందకు వస్తున్న విషయం తెలుసుకున్న స్థానికులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో బిచ్కుంద పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రిని చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపడంతో డీబీఎల్ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో జనసందోహం కనిపించింది.సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అధికారులు, పోలీసులు సమన్వయంతో చర్యలు చేపట్టారు. వివాహ విందు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అతిథులను ఆత్మీయంగా పలకరించి వారి రాకకు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి సీపీఎం..

-ఆగస్టు 20న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

ప్రజాదివాస్
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కామారెడ్డిలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను గుర్తించి ప్రత్యేక నియామక క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగులకు వయోపరిమితి సడలింపుతో పాటు పోటీ పరీక్షలకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 2014లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, 12 సంవత్సరాలు గడిచినా ఆ హామీని నెరవేర్చలేకపోయిందని చంద్రశేఖర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని, రెండున్నరేళ్లు గడుస్తున్నా కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టళ్లలో ఉంటూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోందని తెలిపారు. ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి



ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 20న కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెంకట్ గౌడ్, మోతీరామ్, కొత్త నరసింహులు, అరుణ్, రేణుక, రాజనర్సు, దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పిచికారి చేసే డ్రోన్ ను ప్రారంభించిన అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి

- ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య

ప్రజాదివాస్
ఆందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపాలిటీ లోని మార్కెట్ యార్డులో పంటలకు పిచికారి చేసే డ్రోన్ ను స్టార్ట్ చేయడం స్టార్ట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మార్క్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ గుప్త మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మున్సిపల్ కౌన్సిలర్ మాజీ కౌన్సిలర్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పాల్వంచ తెలంగాణ మైనారిటీ బాలికల కళాశాలకు పురస్కారాల పంట

**– అధ్యాపకురాలు బీపాషాకు 'ఉత్తమ ప్రధానాచార్యుల' అవార్డు**

ప్రజాదివాస్
విద్యాభ్యాసంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వరుసగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటుతున్న పాల్వంచలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల కళాశాల--1 ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. కళాశాల అభివృద్ధికి, విద్యార్థినుల అత్యుత్తమ విజయాలకు కృషి చేసిన ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న ప్రధానాచార్యులు ఎస్.కె. బీపాషాకు "ఉత్తమ ప్రధానాచార్యుల" ప్రతిభా పురస్కారం లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలనాధికారి (కలెక్టర్) అంకిత్, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.తరగని ప్రతిభ.. రాష్ట్ర స్థాయి 2022లో ఎస్.కె. బీపాషా



బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కళాశాల విద్యార్థినులు విద్యా రంగంలో అద్భుత విజయాలు సాధిస్తున్నారు.2023 ఎం డి. హీనా కౌసర్ (460/470) మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించారు.2024 టి. శ్వేత (464/470) మార్కులతో మెరిసారు.2025 ఎం.డి. అఫియా (466/470), టి. శ్వేత (464/470), ఎస్.కె. అంజుమ్ కౌసర్ (463/470)లతో పాటు ఎస్.కె. రంజాన్ బీ (438/440) మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్‌తో సంచలనం సృష్టించారు.2026 ప్రథమ సంవత్సరంలో ఎస్.కె. ఫరాహానా సుల్తానా (430/440), ద్వితీయ సంవత్సరంలో ఎస్.కె. రంజాన్ బీ (990/1000), ఎం.డి. అఫియా (989/1000), పి.రిహానా బేగం (978/1000), ఎం.డి. అల్వియా కౌనీన్ (975/1000) మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు.ప్రత్యేక బోధన, నిరంతర మూల్యాంకనం, పోటీ పరీక్షల శిక్షణ భవిష్యత్ మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఇక్కడి విద్యార్థినులు ఇంజనీరింగ్, వైద్య రంగాలతో పాటు వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారు."ఈ పురస్కారం నా ఒక్కరి కృషి మాత్రమే కాదు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు తల్లిదండ్రుల సమష్టి ప్రయాణ ఫలితం. ఈ గుర్తింపు మన గురుకుల కళాశాల సంస్థ మొత్తానికే చెందుతుంది."
– ఎస్.కె. బీపాషా, ప్రధానాచార్యులు

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి

ప్రజాదివాస్
వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం నార్లవాయి, నల్లబెల్లి గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి,పోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు.మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గ్రామ దేవతల పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం, భక్తి ఎంతో గొప్పదని, ఇలాంటి పుణ్యకార్యాల్లో గ్రామస్థులంతా ఐక్యంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించి, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం



ఎల్లప్పుడూ ఉంటుందని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాతపాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో ఘనంగా శ్రావణమాస బోనాల మహోత్సవం

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ విమలాదేవి దంపతులు**

**– బోనమెత్తిన కొత్వాల**

**– అమ్మదయవుంటే అంతా శుభం జరుగుతుంది – కొత్వాల**

ప్రజాదివాస్
పాతపాల్వంచ లోని గడియకట్ట ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న శ్రీ మైసమ్మ తల్లి దేవాలయం లో శ్రావణ మాసపు బోనాలు మహోత్సవంఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసపు మొదటి ఆదివారం నిర్వహించే బోనాల కార్యక్రమాన్ని ఆదివారం కనులపండుగగా నిర్వహించారు. దేవాలయం పూజారులు పురాణం పవన్ శర్మ శాస్త్రి, పురాణం సుమన్



శాస్త్రి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ ప్రత్యేక పూజల్లో డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పాతపాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు తమతమ ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.బోనమెత్తిన కోత్వాల: ఈ సందర్భంగా మహిళలతోపాటు కొత్వాలబోనమెత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.అమ్మదయ వుంటే అంతా శుభమే జరుగుతుంది: అమ్మలకన్న అమ్మదయ వుంటే అంతా శుభమే జరుగుతుందని కొత్వాల అన్నారు. అమ్మను పూజిస్తే సకల పాపాలు తొలగిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కోత్వాల విమలాదేవి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, శ్రీమైసమ్మతల్లి దేవాలయం కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్,గడదేశి వెంకటేష్, పాశం నాసరయ్య,బర్ల పాపారావు, ముత్యాల కోటేశ్వరరావు, బొందిల శేషగిరి, కొండపల్లి నాగరాజు, దుర్గా రావు, వజ్జల రాము, చిన్నపండు, ధర్మరాజుల రమేష్, యాటా బొందిలి బాలాజీ, బండారు తేజ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి లైరాను ఆశీర్వదించి కానుకలు అందజేసిన మడే బిక్షపతి

**– తెలంగాణ ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి**

ప్రజాదివాస్
హనుమకొండ జిల్లా పరకాల మండల కేంద్రంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జిల్లెల్ల కుమారస్వామి ఉపాధ్యాయిని కుమారుడు ప్రశాంత్ మాధవిల కుమార్తె ప్రథమ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగినవి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుమారస్వామి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకొని పిల్లలే ప్రపంచంగా జీవిస్తున్న వీరు ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని వారి కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్గా మరియు కోడలు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారని తన పిల్లల్ని గొప్ప విద్యావంతులను చేసి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడే విధంగా చేసినందుకు అభినందించారు ఈ సందర్భంగా చిన్నారీ లైరా ను నిండు మనసుతో ఆశీర్వదించినారు వీరితో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దుప్పటి సుందరం ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జిల్లెల్ల దేవేందర్ భూపాలపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య మరియు రాష్ట్ర అధ్యక్షులు గొర్రె విజయభాస్కర్లు పాల్గొన్నారు.



# మదన్మోహన్ ట్రస్ట్ మెగా జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చందాపూర్ గ్రామంలో ఈనెల 24న మదన్మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. "సేవ అంటే మదన్ అన్న.. మదన్ అన్న అంటే సేవ" అని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు.నిరుద్యోగ యువత పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని తమకు నచ్చిన ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. అదేవిధంగా మదన్ అన్న ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ పేదల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి ఆపరేషన్లు చేయించడంతో పాటు కరోనా సమయంలో పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజా సేవకు ప్రాధాన్యతనిచ్చే ఇలాంటి నాయకుడు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ రాఘవేందర్ గౌడ్, చందాపూర్ గ్రామ అధ్యక్షుడు ముద్దు మహిపాల్, యూత్ అధ్యక్షుడు నరేష్, రాజయ్య, సందయ్య, సాయిలు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన రిశ్వితకు ఘన సన్మానం..

ప్రజాదివాస్


ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇటలీలో జరిగిన పోటీల్లో రజత పతకం సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రిశ్విత సుంచనకోటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించారు.ఆదివారం కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రిశ్వితను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని షబ్బీర్ అలీ అన్నారు.రిశ్విత సాధించిన విజయం తెలంగాణ యువతకు, ముఖ్యంగా క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పట్టుదల, కృషి, ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని రిశ్విత నిరూపించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.రిశ్విత క్రీడా ప్రస్థానంలో అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని షబ్బీర్ అలీ తెలిపారు.ఈ సందర్భంగా రిశ్విత సుంచనకోట మాట్లాడుతూ తనను సన్మానించి ప్రోత్సహించడంతో పాటు ఆర్థిక సహాయం అందించిన షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తే మరింత మంది ప్రతిభావంతులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఐరేనీ సందీప్ కుమార్, సుదర్శన్, గోనె శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి ఎస్సై మహేందర్

ప్రజాదివాస్
వాంకిడి, ఆగస్టు 16: వాంకిడి మండల కేంద్రంలోని గణేష్‌పూర్ గ్రామంలో నిర్వహించిన పోలీసు అవగాహన కార్యక్రమంలో ఎస్సై మహేందర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ నహీం సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి తమను మీ స్నేహితులుగా, పరిచయస్తులుగా పరిచయం చేసుకుని నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఫోన్‌లో మాట్లాడిస్తూ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని తెలుసుకుని ఖాతాల్లోని డబ్బులను కాజేస్తున్నారని హెచ్చరించారు.ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, పిన్, బ్యాంకు వివరాలు లేదా ఇతర రహస్య సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని నహీం సూచించారు. సైబర్ నేరాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.



# సత్తార్ సాహెబ్ మృతి సమాజానికి తీరని లోటు

# మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**- హాజీ సయ్యద్ సత్తార్ భౌతికకాయానికి ఘన నివాళి**

**- సత్తార్ సాహెబ్ నివాసానికి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ముస్లిం పెద్దలు**

ప్రజాదివాస్

నాయుడుపేట పట్టణానికి చెందిన ప్రముఖ సమాజ సేవకులు, వయోవృద్ధులు హాజీ సయ్యద్ సత్తార్ సాహెబ్ మృతి చెందడం స్థానిక సమాజానికి, ముస్లిం మైనారిటీ వర్గాలకు తీరని లోటని సుల్లూరుపేట మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు కిలివేటి సంజీవయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. స్థానిక జామియా మసీదు సమీపంలోని, షాదీ మంజిల్ ఎదురుగా నివసిస్తున్న సయ్యద్ ఇస్మాయిల్ తండ్రి సయ్యద్ సత్తార్ సాహెబ్ గారు గత కొంతకాలంగా వయోభారంతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం అర్ధరాత్రి 12:45 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్త పట్టణంలో వ్యాపించడంతో పలువురు ప్రముఖులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన సంజీవయ్య విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సోమవారం ఉదయాన్నే నాయుడుపేటలోని సత్తార్ సాహెబ్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ సత్తార్ భౌతికకాయానికి పూలమాలలు వేసి అశ్రునయనాల మధ్య ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్తార్ సాహెబ్ కుమారుడు సయ్యద్ ఇస్మాయిల్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సత్తార్ సాహెబ్ నిబద్ధత, నిరాడంబరత కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో అందరితో ఆప్యాయంగా ఉంటూ, దైవచింతనతో జీవించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ తీరని లోటును తట్టుకునేందుకు, ఈ కష్టసమయంలో వారి కుటుంబ సభ్యులకు తగిన మనోధైర్యాన్ని ప్రసాదించాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున హాజరైన నాయకులు ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు పార్టీ కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో





నాయుడుపేట టౌన్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి, ఓజిలి మండల అధ్యక్షులు పదార్థి హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు కాటకం జయరామయ్య, వివేక్, రహమతుల్లా, భవన్ తదితరులు ఉన్నారు. వీరంతా కూడా సత్తార్ సాహెబ్ భౌతికకాయానికి నివాళు లర్పించి, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. స్థానిక ముస్లిం పెద్దలు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు.

# వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

**-డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు**

**-ఎస్సై పవన్ కుమార్**



ప్రజాదివాస్

గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు గోకవరం ఎస్సై వి యన్ వి పవన్ కుమార్ ఆదివారం తెలిపారు.రంపచోడవరం పర్యాటక ప్రాంతాలకు వెళ్లే పర్యాటకుల రాకపోకలు అధికంగా ఉండే నేపథ్యంలో, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల భద్రతను కాపాడడం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడాన్ని అరికట్టడం కోసం ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అప్రమత్తంగా మరియు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాతో పాటు కోర్టు విధించే 2 రోజుల జైలు శిక్షకు గురికాబడతారని హెచ్చరించారు.ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్.ఐ. పవన్ కుమార్ కోరారు.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులు మీదగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకుంటున్న పలువురు అధికారులు







ప్రజాదివాస్

80 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం మండల కేంద్రం అమృతలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి,ఎస్.వెంకటలక్ష్మి, మండల వ్యవసాయాధికారి,ఎం.హేమంత్ భరత్ కుమార్, మండల తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ రెస్ట్ గా పని చేస్తున్న మౌనిక లు ప్రజలకు ఉత్తమ సేవలందించిన క్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసాపత్రం మరియు షీల్డ్ లు అందించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,డా.వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ,బి.ఉమామహేశ్వర్, బాపట్ల శాసనసభ్యులు,వేగేశన నరేంద్ర వర్మ రాజు,డిఎం అండ్ హెచ్ ఓ,విజయమ్మ, తదితరులున్నారు.

# స్వేచ్ఛా ఫలాలు అందరికీ దక్కినప్పుడే స్వాతంత్ర్యానికి సార్థకత

**- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జోగి సురేష్**

ప్రజాదివాస్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది పదులు పూర్తవుతున్నా, ఆ స్వేచ్ఛా ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సామాజిక వేత్త, నాయకులు జోగి సురేష్ అభిప్రాయపడ్డారు. దాదాపు రెండు శతాబ్దాల సుదీర్ఘ పోరాటాలు, వేలాది మంది త్యాగధనుల బలిదానాల ఫలితంగా 1947 ఆగస్టు 15న మన భారతావనికి బ్రిటిష్ బానిస సంకెళ్ల నుండి విముక్తి లభించిందని ఆయన గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక దినాన్ని పురస్కరించుకుని కోటపోలూరు పంచాయతీలోని గిరిజన కాలనీలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గిరిజన కాలనీలోని పేద విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, రైటింగ్ ప్యాడ్‌లు, వాటర్ బాటిళ్లు, పెన్నులు, పెన్సిళ్లు మరియు రబ్బర్లతో కూడిన విద్యా సామగ్రిని ఆయన చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జోగి సురేష్ ప్రసంగిస్తూ “నేటి పిల్లలే రేపటి పౌరులు. ఎంతటి పేదరికంలో ఉన్నప్పటికీ విద్య ద్వారానే సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ చదువును ఆయుధంగా మలుచుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, పేదరికం, అజ్ఞానం లేని సమాజాన్ని నిర్మించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లవుతుందని స్పష్టం చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ‘కోటపోలూరు యూత్’ సభ్యులు, గ్రామీణ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు







స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. విద్యార్థులకు సహాయం అందించిన నిర్వాహకులకు గిరిజన కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న లంక లితీష్

ప్రజాదివాస్



ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మైలవరంలోని ప్రజలకు, అవసరాలు కనుగుణంగా సేవలందించిన, విధానాన్ని గుర్తించి పి 4 విభాగంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ గాను సర్టిఫికెట్ ను ఆంధ్ర రాష్ట్ర మంత్రివర్యులు ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా పార్లమెంట్ మెంబర్ కేశినేని శివనాధ్ (చిన్ని ) సమక్షంలో లితీష్ గారికి అందజేశారు ఈ సందర్భంగా మైలవరంలోని ప్రముఖులు నాయకులు, అభినందనలు తెలియజేశారు.

# నేడు పొన్నూరు ఆటోనగర్ ఎన్నికలు...

ప్రజాదివాస్

గుంటూరు జిల్లా,నేడు సోమవారం పొన్నూరు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం ఎం ఎం ఎం ఖుద్దూస్ ఆదివారం మీడియాకు తెలిపారు. స్థానిక జి బి సి రోడ్డు లోని ఆటో నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలలో అధ్యక్ష పోటీలో ఎండి. జఫ్రుల్లా( గొడుగు), తాళ్లపల్లి శ్రీను( కాగడ), జంపనాతి శ్రీధర్( ఉంగరం) గుర్తుపై అభ్యర్థులుగా పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో అసోసియేషన్ లో ఉన్న 326 మంది ఓటర్లు




తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన వివరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ది ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా అభ్యర్థుల తరపున 26 ఏజెంట్లను కూడా ఏర్పాటు చేసుకునేందుకు సూచించామని చెప్పారు. ఓటర్లు తగిన సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు . పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పట్టణ పోలీసుల సహకారం కోరామన్నారు. పోలింగ్ సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, అభ్యర్థులు, ఓటర్లు సహకారం అందించాలని రిటర్నింగ్ ఆఫీసర్ ఎం ఎం ఖుద్దూస్ తెలియజేశారు...

# పొన్నూరులో భారీ చోరీ...

ప్రజాదివాస్

గుంటూరు జిల్లా, పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన ఆలపాటి వెంకట శ్రీనివాస్ ఇంట్లో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ఇంటిలోనికి ప్రవేశించి బీరువాలో ఉన్న ఏడు సవర్ల లంగా ఆభరణాలు దొంగిలించకపోయినట్లు పొన్నూరు సీఐ కిషోర్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. ఆలపాటి వెంకట శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గుంటూరు క్లూస్ టీం రంగంలోకి దింపి విచారిస్తున్నట్లు తెలిపారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని పేర్కొన్నారు...





# ‘సనాతన ధర్మం’పై నా మాటలు వక్రీకరించారు: అనసూయ పోస్ట్

నటి అనసూయ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవల హిందూ ధర్మంపై ఆమె చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సనాతన ధర్మాన్ని అవమానించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ వ్యవహారంపై అనసూయ స్పందిస్తూ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. తన వ్యాఖ్యలను కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించారని, తాను ఏ మత విశ్వాసాలనూ కించపర్చేలా మాట్లాడలేదని వివరణ ఇచ్చారు.నా అనుభవమే వారికో హెచ్చరిక!“నా మాటలను కొందరు కావాలనే వక్రీకరిస్తున్నారు. అందుకే ఈ వివరణ ఇవ్వాల్సి వస్తోంది. నేను మాట్లాడింది కొంతమంది గురించి మాత్రమే. నాపై అభ్యంతర కామెంట్లు చేస్తూ, వ్యక్తిగత దాడులు, బెదిరింపులకు దిగే వాళ్ల గురించే నేను చెప్పాను. అది ఏ మతాన్ని గానీ, వర్గాన్ని గానీ ఉద్దేశిస్తూ చెప్పిన మాట కాదు. నన్ను టార్గెట్ చేస్తున్న వాళ్లకు ఒక విషయం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నా. నేను సనాతన ధర్మాన్ని పాటించే హిందువుని. నా ధర్మం, విలువలు, విశ్వాసాల పట్ల నాకు ఎలాంటి చింత లేదు. ధైర్యంగా ఉండటం.. నిజం వైపు నిలబడటం, తప్పును తప్పు అని చెప్పడం, ఎదుటివారిని మనిషిగా గౌరవించడం.. ఇవన్నీ నాకు ధర్మమే నేర్పింది. హనుమాన్ జీ ధైర్యం, బలమే నాకు స్ఫూర్తి. అందువల్ల అన్యాయం జరిగినప్పుడు మాట్లాడకుండా ఉండలేను. నా మాటల నుంచి అసలు విషయం తొలగించి.. సనాతన ధర్మాన్ని అవమానించినట్లుగా వక్రీకరించి ప్రచారం చేయడం సరికాదు. మతం ఆధారంగా నేను ఎవరిపైనా ఓ నిర్ణయానికి రాను. వేధించే వాళ్లను మాత్రమే ప్రశ్నిస్తా. అందువల్ల ఎడిట్ చేసిన క్లిప్‌లు, సగం సగం కథనాల వలలో పడకండి. అన్ని విషయాలు తెలుసుకున్న తర్వాతే ఓ అభిప్రాయానికి రండి” అని అనసూయ తన



పోస్ట్‌లో రాసుకొచ్చారు.



# లెఫ్టినెంట్ కల్నల్ గా వెంకీ

లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డిగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు కథానాయకుడు వెంకటేశ్. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్న మల్టీస్టారర్ చిత్రం కోసమే ఆయనీ కొత్త అవతారమెత్తారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న సినిమా ఇది. సురేశ్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. వెంకీతో పాటు కల్యాణ్‌రామ్ మరో కథానాయకుడిగా నటిస్తున్నారు. చిత్ర పరిశ్రమలోకి వచ్చి వెంకటేశ్ 40ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం ఈ సినిమా నుంచి ఆయన ఫస్ట్‌లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం.అందులో తను శక్తిమంతమైన ఆర్మీ అధికారిగా.. ఆకట్టుకునేలా కనిపించారు. లెఫ్టినెంట్ కల్నల్ అయిన ఆయన కౌంటర్ టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్‌లో నిపుణుడిగా కనిపిస్తారని చిత్ర వర్గాలు తెలియజేశాయి. వినోదం, కుటుంబ భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఇది వచ్చే ఏడాది సంక్రాంతికి రానుంది. ఇందులో వెంకీకి జోడీగా కీర్తి సురేశ్, కల్యాణ్‌రామ్‌కు జంటగా కృతిశెట్టి నటిస్తున్నారు.





# హద్దులు దాటొద్దు.. నా పరువు తీయొద్దు: భార్యకు గోవిందా హెచ్చరిక

ప్రముఖ బాలీవుడ్ నటుడు గోవిందా, ఆయన భార్య సునీతా ఆహూజా మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. గోవిందా పలువురు కథానాయికలతో సంబంధాలు పెట్టుకొని తనను మోసం చేశారంటూ ఇటీవల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం గోవిందాతో కలసి ‘రూప’ సినిమాలో నటిస్తున్న కోమల్ రాణి స్వర్ణకార్ తోనూ ఆయనకు సంబంధం ఉందంటూ సునీత వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా గోవిందా స్పందించారు. తన పరువుప్రతిష్ఠలకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేయకుండా హద్దుల్లో ఉండాలంటూ హెచ్చరించారు.

“చాలా కాలం తరువాత నేను ఓ సినిమా చేస్తున్నాను. ఇలాంటి సమయంలో నువ్వు నా పరువు తీసేందుకు, నాకు అభిమానుల మద్దతు లేకుండా చేయడానికి, ఈ సినిమాతో నేను నష్టపోయేలా చేయడానికి ప్రయత్నిస్తున్నావు. నువ్వు ఫుడ్ షో చేస్తున్నప్పుడు నా సపోర్ట్ కోసం నన్ను ఆ కార్యక్రమానికి ఆహ్వానించావు. అది నీ హక్కు. కానీ నేను ఓ ప్రాజెక్టును మొదలుపెట్టిన సమయంలో ఇలా చేయడం సరికాదు. సామాన్య కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చినవారిని(కోమల్‌రాణి స్వర్ణకార్‌ను ఉద్దేశించి) ఇలా అవమానపరిచి, భయపెట్టి వారు బలవంతంగా ఇక్కడి నుంచి వెళ్లిపోయేలా చేయొద్దు. నీ వెనుక ఓ గ్యాంగ్ ఉంది. వాళ్ల అండతో నువ్వు రెచ్చిపోయి మాట్లాడొద్దు. నీకు మళ్లీ నా మద్దతు అవసరమయ్యే రోజు రావొచ్చు. కాబట్టి దయచేసి పాడ్‌కాస్ట్‌లలో ఇలా బహిరంగంగా హద్దుమీరి వ్యాఖ్యలు చేయొద్దు సునీతాజీ! థ్యాంక్యూ” అని గోవిందా పేర్కొన్నారు.

# సంక్రాంతి బరిలో ‘సంబరాల ఏటిగట్టు’.. సాయితేజ్ మూవీ విడుదల ఖరారు




హైదరాబాద్: సాయిదుర్గా తేజ్ కథానాయకుడిగా రోహిత్.కె.పి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘సంబరాల ఏటి గట్టు’ . ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ విడుదల తేదీ ఖరారైంది. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న సినిమాను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.‘రూ.125 కోట్ల వ్యయంతో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్న చిత్రమిది. సాయిదుర్గా తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్. పీరియాడిక్ కథతో ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభవాన్ని పంచేలా తెరకెక్కిస్తున్నాం. భారీ హంగులతో చిత్రీకరిస్తున్న ఈ మూవీ తెలుగుతోపాటు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోవిడుదల కానుంది’ అని సినీ వర్గాలు తెలిపాయి. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బి.అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# ఆ విషయంలో నా భార్య లావణ్యకు థాంక్స్ చెప్పాలి: వరుణ్ తేజ్




‘కొరియన్ కనకరాజు’ సినిమాతో విజయాన్ని అందుకున్నారు నటుడు వరుణ్ తేజ్ . ఆయన ప్రధానపాత్రలో మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా వైజాగ్‌లో సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. ‘ఏడేళ్లుగా సినిమాలు సరిగ్గా లేకపోవడం వల్ల బాధపడ్డా. నన్ను నా కంటే ఎక్కువ నమ్మిన నా భార్య లావణ్యకు థ్యాంక్స్’ అని అన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం.. నాకు పండగలాంటిది:

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆర్మీ కుటుంబంలో జన్మించిన తనకు ఆగస్టు 15 అంటే ఎనలేని అభిమానమని తెలిపారు. రకుల్ తండ్రి కుల్విందర్ సింగ్.. భారత సైన్యంలో కల్నల్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఆయన బదిలీల కారణంగా రకుల్ బాల్యమంతా బోర్డర్ ఏరియాల్లో, ఆర్మీ వాతావరణంలోనే గడిచింది. “ఆర్మీ కుటుంబంలో పుట్టిన నాకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సాధారణ సెలవురోజు కాదు.. అదో పెద్ద పండగ. నేను దిల్లీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నాను. ఆగస్టు 15న.. మా పాఠశాలలో జరిగిన వేడుకలు నా జీవితంలో అత్యుత్తమ జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. పాఠశాల రోజుల్లో దేశభక్తి గీతాల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేదాన్ని. దేశం కోసం పాటలు పాడడం ఎంతో గర్వంగా అనిపించేది ” అని రకుల్ ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. చరిత్ర నుంచి వెండితెరపైకి.. దేశభక్తి నేపథ్యంలో ముస్తాబవుతున్న చిత్రాలివే రకుల్ సినిమాల విషయానికొస్తే.. దర్శకుడు నితేశ్ తివారీ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోన్న ‘రామాయణ’ చిత్రంలో ఓ పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆమె ‘శూర్పణఖ’గా కనిపించనున్నారు.

